THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

# గోలకొండ పత్రిక

Estd. 1926 | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 19 సంచిక: 18 ** హైదరాబాద్, గురువారం 20-1-1966, ** 4 పేజీలు 7 పైసలు

**గోలకొండ పత్రిక చందారేట్లు**

| | |
|---|---|
| సంవత్సరానికి | రు. 27-00 |
| అర్ధ సంవత్సరానికి | 14-00 |
| మూడు నెలలకు | 7-00 |
| విడిగా | 7 పైసలు |
| ఆదివారం సంచిక | 10 పైసలు |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

**చిన్నతరహా పరిశ్రమలకు లోహముల కేటాయింపు**

న్యూఢిల్లీ, జనవరి 19

ఈసంవత్సరం మొదటి నాల్గు నెలలకై చిన్నతరహా పరిశ్రమలకై 8812 టన్నుల వివిధ లోహములను కేంద్రప్రభుత్వము విడుదల చేసింది. పరిశ్రమలు సరఫరా మంత్రాంగములోని చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ ఈలోహములను ఆయారాష్ట్రాలకు అలాట్ చేస్తారు. ఇందులో రాగి 1718టన్నులు, తుత్తునాగము 1607 టన్నులు, సీసము 888 టన్నులు, టిన్ను 166 టన్నులుకలదు.

# జనవరి24న నూతన కేంద్ర మంత్రిమండలి నిర్ణయఅవకాశం

## 186 ఓట్ల మెజారిటీతో శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక

### తాము నెహ్రూ, లాల్‌బహదూర్‌ల విధానాలనే పాటిస్తామని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 19

*కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి, భారత దేశానికి నాయకత్వంవహించే ప్రధానిపదవికి శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఎన్నికయ్యారు. శ్రీమతి గాంధికి 355 ఓట్లు, వీరి ప్రత్యర్థి దేశాయికి 169 ఓట్లు వచ్చాయి.*

శ్రీమతిగాంధి మంత్రివర్గం జనవరి 4న ప్రమాణ స్వీకారం చేస్తుంది. ఒకరోజుముందుగా మంత్రిమండలి సభ్యుల పేర్లు ప్రకటించవచ్చని తలచబడుతున్నది.

ఈ నాయకత్వ ఎన్నిక అనంతరం ప్రధాని పండా రాష్ట్రపతి భవనానికివెళ్ళి శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక వార్తను తెలిపి తమ మంత్రిమండలి రాజీనామాను రాష్ట్రపతికి అందజేశారు. శ్రీ పండా రాష్ట్రపతివద్దకు శ్రీ సత్యనారాయణ నిన్నాను వెంట నిడుకొని వెళ్ళారు.

రాష్ట్రపతి శ్రీమతిగాంధి కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచేవరకు ప్రస్తుత మంత్రివర్గాన్ని కొనసాగించవలసినదిగా శ్రీ పండాను కోరారు. నేడు కాంగ్రెసుపార్టీ నాయకురాలుగా ఎన్నికయిన శ్రీమతి ఇందిరాగాంధి రాష్ట్రపతిని ఈనాయంత్రం పాల్గు గంటలకు కలవనున్నారు. రాష్ట్రపతి నూతన మంత్రివర్గాన్ని ఏర్పరచవలసినదిగా శ్రీమతి గాంధిని అహ్వానించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకురాలిగా ఎన్నికయినందర్భగా పలువురు అందచేసిన అభినందనలకు శ్రీమతి గాంధి కృతజ్ఞతలు తెలిపారు. మనం పెక్కు ఇబ్బందులలో ఉన్నామని మన దేశం ఉన్నతమైనదనిమహాత్మాగాంధి, నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి తూచిన ఉదాత్తమైనమార్గాన్ని అనుసరించాలన్నారు. తమను లాల్ బహదూర్ శాస్త్రి పండిత్‌జీ రాజకీయాలలోకి తీసుకొనినవిధాన్చారన్నారు- శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి శాంతి కొరకై తమ ప్రాణాలు అర్పించారు. అట్టి శాంతికే లక్ష్యంగాఉంచుకొని దేశాన్ని సుదృఢంగాచేసుకొని మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనాలి.

శ్రీమతిగాంధి తమను ఎల్లప్పుడూ దేశసేవికగా భావించుకొనుమని తమ తండ్రిగారు తమను ప్రథమ దేశ సేవకునిగా తలచినవారన్నారు.

"గొప్ప సాంప్రదాయాలు వారసత్వంగల గొప్పదేశం మనది- ప్రజలు పెక్కుకష్టాలు అజ్ఞానంలో ఉన్నారు అవసరమైనప్పుడు ఎట్టి గొప్ప పరీక్షలనయినా ఎదుర్కొనడానికి ధైర్యంగా ఒక్కటిపై నిలబడగలరు. లక్ష్యంగా మనజాతి ఎట్టిఇబ్బందులను క్లిష్టసమస్యలనయినా ఎదుర్కొనగలదని తాము విశ్వసిస్తున్నామన్నారు. ముఖర్జీదేశాయికి ప్రత్యేకంగా అభినందనల తెలిపారు- రాజకీయాలలో ఎన్నికలు సర్వసామాన్యమైనవి. ఎన్నికలు అయిపోగానే అన్నివిభేదాలు మరచి కలసి కట్టుగా పనిచేయడం ముఖ్యముగా ఇప్పుడు మనదేశంఉన్న పరిస్థితులలో కాంక్షనీయంఅని వివరించారు. శ్రీమతిగాంధి తనపట్లఉంచిన విశ్వాసానికి అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వహించగలమని విశ్వసిస్తున్నామన్నారు.

**కొత్తమంత్రివర్గనిర్మాణం**

రాష్ట్రపతిని కలసినతరువాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము మంత్రివర్గాన్ని ఏర్పరచేవరకు కొన్నాళ్ళు పదుతుండవచ్చాను- అలా తాము ఎప్పటివరకు మంత్రివర్గాన్ని ఏర్పరచగలిగేది తేదీని చెప్పలేమని ఎన్నిక వాదలుస్తున్నామన్నారు- సమస్యలు సాధ్యమైనంతవరకు పరిష్కరించాల్సి ఉన్నప్పటికి శ్రీమతి ఇందిరా గాంధి పరిపక్వ నిర్ణయాలూ పకటంలోతీసుకొని ఆమె పరిపాలన పరిశ్రమ ప్రసిద్ధమయ్యేట్లు చేసుకోగలరని శ్రీ బహ్మయ్య ఆశించారు.

నగర కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు శ్రీ ఎర్రాసత్యనారాయణ- "శ్రీమతి గాంధి ఎన్నిక హర్షణీయం. ఒకమహిళ ప్రత్యక్ష వ్యక్తి ధీపైనకూర్చుకొని భారత దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను ఆమె పరిష్కరించగలరనే విశ్వాసం వుంది."

స్వామీ రామానంద తీర్థ శ్రీమతి గాంధి ఎన్నికపట్ల హర్షం ప్రకటిస్తూ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సరియైన నిర్ణయాన్ని చేసిందని అన్నారు

ఎ.పి.టి.యు.సి. ప్రధానకార్యదర్శి శ్రీయస్. సత్యనారాయణరెడ్డి హర్షం ప్రకటిస్తూ శ్రీమతి గాంధి ఎన్నికవల్ల గుత్తాపత్రాలకు, సామ్రాజ్య వాదానికి సుముఖులైనవారికి పోటుమి లభించిందని అయినా శ్రీ మొరార్జీకి పడ్డిన వోట్లసంఖ్యను చూస్తే కాంగ్రెస్‌లోనే అభివృద్ధి నిరోధకులసంఖ్య ఎంత ఎక్కువగావుందో ప్రజలు తెలుసుకోవచ్చని అన్నారు.

## శ్రీమతిగాంధి ఎన్నికపట్ల రాష్ట్ర ప్రముఖుల హర్షం

హైదరాబాద్, జనవరి 19

శ్రీమతి ఇందిరాగాంధి కాలోచితమైన ప్రధాన మంత్రిగా ఎన్నికైన వార్తను అంటనగరాలలోని ప్రజలు హర్షాతిరేకముతో స్వీకరించారు. సామాన్య పౌరులు ఆశించిన వ్యక్తి ప్రధాని కావడముకూడా ప్రజలకు సంతృప్తిని కలిగించింది. భారత ఉపఖండము లాంటి బృహత్ ప్రజాస్వామిక దేశానికి ఒక మహిళ ప్రధాన మంత్రిగా ఎన్నుకోబడడము ప్రధానముగా మహిళలకు అత్యంత ఆనంద దాయకముగా ఉంది.

రాష్ట్రమంత్రులు, నగరములోని ప్రముఖులు పాలా మంది హర్షము తెలియచ్చుతూ ప్రకటనలు చేశారు.

ఆహార మంత్రి శ్రీఎ.సి.సుబ్బారెడ్డి శ్రీమతి గాంధికి అభినందనలు తెలుపుతూ దేశాన్ని సరియైన మార్గంలో నడిపించేశక్తిని శ్రీమతి ఇందిరకు ఇమ్మని భగవంతుడికి ప్రార్థిస్తున్నానని అన్నారు.

రాష్ట్ర హోంమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ హర్షం ప్రకటిస్తూ శ్రీమతి గాంధి దేశాన్ని సరియైనదిశపైపోషణలిజం లక్ష్యసాధనకు కృషి చేయగలరని ఆశించారు.

**శ్రీ బహ్మయ్య హర్షం**

శ్రీమతి ఇందిరా గాంధి ప్రధాన మంత్రిణి అయినందులకు రాష్ట్రశాసన సభ శ్రీ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అభినందనలు తెలిపారు.

ఆమె అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షురాలుగా ఉన్నప్పుడు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకొన్న సందర్భాలున్నాయని ఆయన ప్రస్తావిస్తూ దేశంలో ఎన్నికల్ని గురించి లోకసభా నియోజకవర్గాలలో దేర్పుటను గూర్చి ఆమె సరైనవర్ణయాలు తీసుకున్నారని అన్నారు. ఇప్పుడు ఆమె క్లిష్టసమస్యల్ని జాతీయంగాను అంతర్జాతీయంగాను పరిష్కరించాల్సి ఉన్నప్పటికి శ్రీమతి ఇందిరా గాంధి పరిపక్వ నిర్ణయాలూ పకటంలోతీసుకొని ఆమె పరిపాలన పరిశ్రమ ప్రసిద్ధమయ్యేట్లు చేసుకోగలరని శ్రీ బహ్మయ్య ఆశించారు.

ప్రశ్న:- మీ మంత్రివర్గంలో తిప్పమైన మార్పులుంటాయా?

సమా:- కొన్నాళ్ళు వేచి ఉంటే మీకే తెలుస్తుంది.

మీ మంత్రిమండలిలోకి మురార్జీని తీసుకుంటారా? అని ఒకరు ప్రశ్నించారు-

శ్రీమతిగాంధి ఇంకా మంత్రివర్గాన్ని ఏర్పరచాలిగదా? అని అన్నారు-

ఒకప్రశ్నకు సమాధానమిస్తూకొంత కాలంతర్వాత తాము లోకసభకు సుస్నారు.

## తాష్కెంట్ ఒప్పందాన్నిగౌరవిస్తాం

### ప్రధాని పదవిని స్వీకరించనున్న శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 19

తాష్కెంటు ప్రకటన ద్వారా శ్రీ లాల్‌బహదూరు శాస్త్రి చేసిన వాగ్దానాన్ని భారత దేశము గౌరవించగలదని భారత ప్రధానిగా పదవిని స్వీకరించనున్న శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రకటించారు.

పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ తాము ఇంకకుపూర్వమే తాష్కెంట్ పత్రికటనను ఆహ్వానించామన్నారు. తాష్కెంటు ప్రకటన ఇండియా-పాకిస్తాన్ల సంబంధాలు సాధారణచర్చలలో తొలిచర్య కాగలదని శాంతి సాధనకు ఎట్టి ప్రయత్నాన్నైనా ఆహ్వానించాలన్నారు.

తాష్కెంటు ప్రకటన అమలు గూర్చి సంప్రదించుటకు ప్రస్తుతము ప్రతినిధులు అయూబ్ ఖాన్‌ను కలుపాల్సిన అగత్యము లేదన్నారు.

తాము అనుసరించనున్న విధానాన్ని స్థూలంముగా వివరిస్తూ త్వరలో ఒక ప్రకటన చేయగలమన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి తమతండ్రి అనుసరించిన ప్రాతిపదిక విధానాలను కాంగ్రెసు ఆమోదించిన నిర్ధారణాలను అనుసరించారని తాము గూడా వారి మార్గాన్నే అనుసరిస్తామన్నారు. నేడు ఆహార అడ్డి రంగాలలోను సరిహద్దుల రక్షణ విషయములోను మన దేశము క్లిష్టమైన ఇబ్బందుల ఎదుర్కొంటున్నదని భారత ప్రజలు చిరకాలముగా పెక్కు ఇబ్బందుల ఎదుర్కొన్నారని ఇప్పుడు లక్ష్యముగా ఐకముగా ఉండి దేశాన్ని పటిష్టము చేసుకొనగలరని అన్నారు శ్రీమతి గాంధి. ప్రతి సమస్యకు ఇతర సమస్యలతో సంబంధము ఉన్నదని ఆహార సమస్యకు వ్యవసాయ పరిస్థితి అభివృద్ధి కావాలని వ్యవసాయాధారితమైన సాముదాయకముగా దేశ ఆర్థికస్థితి కాగునడాలని ఈ విధముగా ఉన్న పరస్పర సంబంధము కలిగి ఉన్నాయనన్నారు వీరు.

**లాహాయం కళాశాల విద్యార్థి యూనియన్**

హైదరాబాద్, జనవరి 19

హైదరాబాద్ లాహాయంకళాశాల విద్యార్థి యూనియన్‌కు ఈ దిగువ వారు కార్యకర్తలుగా ఎన్నికయినారు: యం. యస్. కింగ్-అధ్యక్షుడు, వి. రాధాకృష్ణ-ఉపాధ్యక్షుడు యస్. శివరాజ-కార్యదర్శి, శ్రీ నారాయణరెడ్డి సంయుక్త కార్యదర్శి, జి. పాపయ్య కోశాధికారి.

## శ్రీమతి గాంధితో కాంగ్రెసు అధ్యక్షుని సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 19

కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ నేటి సాయంత్రము శ్రీమతి ఇందిరా గాంధిని కలిశారు- 15 నిమిషాలు సంప్రదించారు- మద్రాసు ముఖ్యమంత్రి భక్తవత్సలం, రాజస్థాన్ ముఖ్యమంత్రి ఎం-ఎల్ - సుఖాడియా పార్లమెంటు సభ్యులు ఇతరులు శ్రీమతి గాంధిని కలసి అభినందనల తెలిపారు- వీరిని కలసిన వారిలో అతుల్యఘోష్, సంజీవ రెడ్డి మద్రాసు ముఖ్యమంత్రి వి- వి- గిరి కలరు-

**నజ్రుల్ ఇస్లాంకవికి రు. 2 వేల గ్రాంట్**

కేంద్ర విద్యామంత్రిచే మంజూరి

న్యూఢిల్లీ, జనవరి 19

కేంద్ర విద్యామంత్రి ఎం-సి-చాగ్లా బెంగాల్ విప్లవకవి కాజి నజ్రుల్ ఇస్లాంకు ప్రస్తుత ఇబ్బందులనుండి కట్టుకొనడానికి తమ ప్రత్యేక నిధినుండి రూ- 2000 వెంటనే చెల్లించుటకుఆదేశాలు జారీచేశారు-

కాంగ్రెసు ఎం-పి- పి-ఆర్-చక్రవర్తి నజ్రుల్ ఇస్లాంకు తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వము నెలకరి రూ. 350 ఇచ్చేదని అగ్రాంటును గత సెప్టెంబర్ నుండి ఆపివేయడమువల్ల ఈకవిఇబ్బందులకు లోనయినాడని కేంద్ర విద్యామంత్రి ప్రకారు. ఈకవికి తోడ్పడవలసినదిగా కోరారు.

## శ్రీమతిగాంధి ఎన్నికకు యుగోస్లావ్‌వర్గాల హర్షం

### కాంగ్రెస్‌లోని యువతరానికి ప్రతినిధి అని ప్రశంస

బెల్‌గ్రేడ్, జన 19

భారతదేశపు కొత్త మహిళా ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికకు యుగోస్లావ్‌వర్గాలు హర్షాన్ని ప్రకటించాయి.

మూడురోజుల క్రితం కామరాజ్ శ్రీమతిగాంధి పేరును ప్రకటించినప్పుడే కాంగ్రెసు పార్లమెంటరీవర్గాలు వీరిని ఎన్నుకోగలవని యుగోస్లావ్ వర్గాలు అభిప్రాయపడ్డాయి- యుగోస్లావ్ పత్రికలు రేడియో టెలివిజన్ భవిష్యత్ భారత ప్రధాని అగు శ్రీమతిగాంధి అభ్యుదయ భావాలను ప్రశంసించాయి- యుగోస్లావ్ అధికార దినపత్రిక లోబ్రాకాంగ్రెసులోని యువతరానికి శ్రీమతిగాంధి సమర్థనుగు ప్రతినిధిగా, వీరిభావాలు అభ్యుదయకరమైనవి మిత్రమైనవని కాంగ్రెస్‌లోని పాతపంథావాదులు వీరికి ఉండగలరని వ్రాసింది- శ్రీమతిగాంధి నిస్సందేహముగా నెహ్రూ, లాల్‌బహద్దూర్‌లు అనుసరించినవిధానాల అమలు పరచగలరన్న విశ్వాసాన్నికూడా యుగోస్లావ్ వర్గాలు వ్యక్తంచేశాయి-

## అమెరికాతో యుద్ధం రావచ్చని చైనా భావన

పెకింగ్, జనవరి 19

అణ్వాయుధాలు లేకపోవడాయకమైన ఆయుధాలతో త్వరలో అమెరికాతో యుద్ధము సంభవించ వచ్చని చైనా సైన్యము అందుకు పూర్తిగా ఆయత్తమై ఉండాలని నేడు చైనా పాలకులు తమ సైన్యానికి తెలిపారు. గత 20 రోజులుగా జరుగుతున్న చైనా సైనిక రాజకీయ ఉన్నతస్థాయిసమావేశము ముగిసింది.

## శ్రీమతిగాంధివిశాలహృదయంతో వ్యవహరించగలరు

### శ్రీసి.వి. రాజగోపాలచారి అభిప్రాయం: శ్రీవాజ్‌పేయీ, శ్రీబెనర్జీల హర్షం

మద్రాస్, జనవరి 19

శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలిగా ఎన్నుకోబడిన వార్తవిని శ్రీరాజగోపాలాచారి తమ కార్యాలను వెల్లడిస్తూ కాంగ్రెసు అంతరంగ వ్యవహారమైన నాయకునికి ఎన్నికపట్ల అంతగా చెప్పవలసిన అవసరము తనకు లేకున్నా, కాంగ్రెసు పార్టీని వ్యతిరేకించే తనకు ఈసందర్భంలోకొన్ని ముఖ్యఅంశాలను స్పష్టీకరించేఅవసరముందనిఅన్నాడు.

శ్రీమురార్జీ కంటే శ్రీమతి ఇందిరాగాంధీ తన తండ్రి మాదిరిగానేజాతీయ సమన్వయవల్ల విశాల హృదయముతో వ్యవహరించగలుగుతారు. అవిభక్త భారత-పాకిస్తాన్ సంబంధాలను మెరుగుపర్చడానికి, అధికారభాషాపిక్ష యమైన ఉర్దూ భాషకు, బెంగాల్ రాష్ట్రాలు కనపరుస్తున్న అభ్యర్థనను అర్థంచేసుకొని కృషిచేస్తారనే నమ్మకం వుందని శ్రీసి.ఆర్. అన్నారు.

ఇక శ్రీముఖర్జీదేశాయి నాయకత్వానికి పోటీనిచ్చి చాలా మంచిపని చేశారు. ముఖ్యముగా కాంగ్రెసు క్రమంగా ప్రజాపక్ష నిరంకుశత్వ ధోరణిలో సంస్థాగత కార్యకలాపాలను నడుపుతూవుండడంవల్ల, శ్రీముఖర్జీ ప్రజాస్వామ్య పరిరక్షణ దృష్టితోపోటీ చేయడం హర్షనీయం. శ్రీముఖర్జీకి వోటువేసిన 169 సభ్యులు సామాన్యంతో తమ నిర్ణయాన్ని ప్రకటించి పార్టీలో వున్న విభేదాలను బహిర్గతంచేశారని, ప్రజలమధ్య పెట్టే పార్టీ సంస్థాగత రహస్యాలు చాలాకాలము దాగవని శ్రీచారి అన్నారు.

**శ్రీఅతుల్ బిహారీవాజ్‌పేయీ**

శ్రీమతి గాంధి కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకురాలిగా, దేశ ప్రధానిగా విజయవంతముగా వ్యవహరించాలని తాను కోరుకున్నానని జనసంఘ్ నాయకులు శ్రీఅతుల్ బిహారీ వాజ్‌పేయీ అన్నారు-

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో కాంగ్రెసుపార్టీ తమసమస్థితిలో ఇక్యాన్ని సాధించాలని, శ్రీమతిగాంధి దేశములోని అతివాద-మితవాద వర్గాలమధ్య సామరస్యాన్ని సాధిస్తే ఆమె కార్యక్రమను నిర్వర్తించి వారవుతారని శ్రీ వాజ్‌పేయీ ఆశించారు-

**శ్రీ నిత్యనారాయణ బెనర్జీ**

అఖిల భారతీయహిందూ మహాసభ అధ్యక్షులు శ్రీ నిత్యనారాయణబెనర్జీ శ్రీమతిగాంధికి అభినందనలు తెలుపుతూ ఆమె దూరదృష్టితో, యువతరము ఆశయాలతో నాయకత్వాన్ని నిలుపుకోగలరని చెప్పారు-

జాతీయ దృక్పథముతో ఆమె ఆహార ఉత్పత్తి, ధరల స్థిరీకరణ విషయములో వాస్తవిక విధానాలను రూపొందించి అనుసరించగలదని శ్రీ బెనర్జీ ఆశాభావాన్నివ్యక్తముచేశారు-

## 13,500 పంపు సెట్లకు విద్యుచ్ఛక్తిఇవ్వాలని నిర్ణయం

### 1966-67 లో విద్యుచ్ఛక్తిబోర్డుచే వ్యవసాయ సర్వీసుకు ప్రాధాన్యత

హైదరాబాద్, జనవరి 19

1966-67 లో రాష్ట్రములోని మొత్తం 700 గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసి 18,500 వ్యవసాయిక పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి కనెక్షన్‌లనుఇవ్వాలని రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డు నిర్ణయించింది.

ఈసంవత్సరము జూన్‌వాటినుండి ప్రారంభం కానున్న 47 లిఫ్టు నీటి సరఫరా పథకాలకు ప్రాముఖ్యతఇవ్వబడుతుందని అధికారవర్గాలు సూచిస్తున్నాయి. ఎన్ని గ్రామాలకు అని కాకుండా ఎంతవరకు వ్యవసాయ అవసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరాఅవుతుందో చూడడము ప్రధానమని ఇటీవల ఢిల్లీలోజరిగినవిద్యుచ్ఛక్తిబోర్డుంద్రైన్మెంబర్ల సమావేశములో నిర్ణయించారు.

వ్యవసాయ పనులకు కావలసిన విద్యుచ్ఛక్తి కనెక్షన్‌లను ఎక్కువ సంఖ్యలో సమకూర్చే నిమిత్తం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డులకు ప్రత్యేకముగా డబ్బునుకేటాయించింది. ఆప్రత్యేక కేటాయింపుకంటే రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు 1964-65 లో రూ 20 లక్షలను, ఈసంవత్సరం రూ. 50 లక్షలను మంజూరుచేశారు. కాని విద్యుచ్ఛక్తి బోర్డు రాష్ట్రంలో వ్యవసాయ సర్వీసు కనెక్షన్‌లను అభివృద్ధిపరిచే నిమిత్తం రూ.611లక్షలపథకాన్నిరూపొందించిన దృష్ట్యాపైకేటాయింపుసరిపోవడంలేదు

పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి కనెక్షన్‌లను అధికసంఖ్యలో పొందించడానికి రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ రూ. 125 లక్షల విలువచేస్తున్న 8 వేల పంపుసెట్లకు ఆర్డర్ చేశారు. వర్తమాన సంవత్సరములో రాష్ట్రములో దాదాపు 8 వేల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి కనెక్షన్‌లను ఇచ్చారు.

**సంక్రాంతినాడు కోళ్ళ పందెములు**

కాకినాడ గూడెం, జన 19

సంక్రాంతినాడు దాదాపు 250 కోడిపందెముల ఆడువారిని ఇప్పటి పోలీసులు అరెస్టుచేసి వారినుండి పెయ్యిరూపాయలునగదు 40కోళ్ళను పట్టుకున్నారు. ఈ ప్రాంతంలో కొన్ని వర్గాలవారు సంక్రాంతినాడు కోళ్ళ పందెముల ఆడుతారు.

**విజయవాడలో**

విజయవాడలో సంక్రాంతినాడు పోలీసులు కోడిపందెముల ఆడే 56 మందిని పట్టుకున్నారు- అరెస్టుచేయబడినవీరు స్థానికమేజిస్ట్రేటుముందు హాజరు పరచబడినారు.

**వియత్‌నామ్ పోరాటానికి ఆదనపు ధనము**

### కేటాయింపునకుజాన్సన్ అభ్యర్థన

వాషింగ్‌టన్, జనవరి 19

వియత్‌నామ్ యుద్ధానికై 12760 మిలియన్ల డాలర్లఅదన గా మంజూరు చేయవలసినదిగా ప్రసిడెంట్ జాన్సన్ కాంగ్రెసును కోరారు.

సెనెటు ప్రసిడెంట్ మరియు ప్రతినిధుల సభ స్పీకర్‌కు వ్రాసినలేఖలో జాన్సన్ వియత్‌నామ్ ప్రజల కోసం తుకు ఈమొత్తం అవసరమని తెలిపారు.

మీ నీరును వృధా చేయకండి

వ్యవసాయదారులకు విజ్ఞప్తి

మాచే తయారు చేయబడిన ఆర్. సి. సి. సిమెంటు పైపులను జిల్లా పరిషత్తు, పంచాయతి సమితులు, వర్క్స్ శాఖలందుకూడా సప్లయి చేయుచున్నాము.



సంప్రదించండి:

ఎన్. ఆర్. రుద్ర సిమెంటు పైప్స్ కంపెని

కొత్తపల్లి జి. కరీంనగరం

దర్శించండి

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం, హైద్రాబాద్

1966 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

నేడే- స్త్రీల రోజు

ప్రదర్శనాలకు పురుషులకు ప్రవేశంలేదు. స్టాల్స్‌నద్ద అవసరమయిన కొద్దిమంది మాత్రమే వుండవచ్చును. స్త్రీలు ఒక చిన్న భాగంపై తమ పేరు అడ్రసు వ్రాసి తమ పిల్లల లేబులలో వుంచవలెను.

(EX 66-26)

## ఆశియా అభివృద్ధి బ్యాంకుకు అమెరికా పెట్టుబడి

### ఇరవై కోట్ల డాలర్లు ఇవ్వాలని కాంగ్రెసుకు అమెరికా అధ్యక్షుని సూచన

వాషింగ్టన్, జన 19

ఆశియా అభివృద్ధి బ్యాంకుకు ఇరవై కోట్ల డాలర్లు ఇవ్వటానికి అనుమతించుమని అధ్యక్షులు జాన్సన్ అమెరికా కాంగ్రెసును కోరారు.

ఆశియాలో శాంతి స్థాపన ప్రపంచ శాంతికి దోహదం చేస్తుందిగనుక తాము ఈ నిధియానికి పచ్చామని అధ్యక్షులు జాన్సన్ అన్నారు.

ఆ ప్రాంతంలో అమెరికా సామ్రాజ్య స్థాపనగాని, ఆప్రాంతాన్ని దోచుకోవాలనిగాని తాము అభిలషించటంలేదని. ఆ ప్రాంత అభివృద్ధికి సహాయ పడే వారిని ప్రోత్సహించటం అవసరమని తాము భావిస్తున్నామని అమెరికా అధ్యక్షులు చెప్పారు.

ఆశియా అభివృద్ధి బ్యాంకు మూలధనంలో మారింట 65 వంతులను ఆసియా దేశాలే ఇస్తున్నాయని అధ్యక్షులు అన్నారు. ఈ బ్యాంకు మూలధనం వంద కోట్ల డాలర్లు.

ఈ బ్యాంకులో ఐక్యరాజ్యసమితి, దాని ప్రత్యేక సంస్థలలో సభ్యురాలైన అన్ని దేశాలూ, కమ్యూనిస్టు కమ్యూనిస్టేతర అన్న భేదం లేకుండా పాల్గొనవచ్చని కూడా వీరన్నారు.

భారత దేశం, ఇప్పటి దేశి 98 కోట్ల డాలర్లు, ఆస్ట్రేలియా 8 కోట్ల డాలర్లు కెనడా, యూరపు దేశాలు పది కోట్ల డాలర్లకు మించే ఈ బ్యాంకు పెట్టుబడి నిధిస్తున్నాయి

పాంటెక్ చేయండి కొరకు

ప్రభాత్ ఇండస్ట్రియల్ వర్క్స్, జడ్గాన్ (వరంగల్)

ఆంధ్ర విశ్వావసు సం॥
పుష్య కృష్ణ చతుర్దశి
రా 7-1 పూర్వాషాఢ రా 11-0
ఉప 7-5 మొ: 8-51 వరకు
(శాలివాహనశకము:30-10-1887)
20-1-1966 గురువారము

# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 జనవరి 1966 గురువారం

## కమ్యూనిస్టు చైనా కొత్త కుతంత్రాలు

—(o)—

గడచిన ఒకటి రెండు సంవత్సరాల కాలములో కమ్యూనిస్టు చైనా పాలకుల విధానాలు తీవ్రమైన పరాజయాన్ని యెదుర్కొన్నవనుటలో యిక యిప్పుడు యెవరికి గూడ సందేహాలు లేవు. కమ్యూనిస్టు చైనా పాలకుల కుట్రలను, వారి వ్యవహారాలను జాగ్రత్తగా గమనించుచున్న అంతర్జాతీయ పరిశీలకులు కమ్యూనిస్టు చైనా విధానాల వైఫల్యాన్ని గూర్చి యేకగ్రీవమైన అభిప్రాయాలను వెల్లడించినారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్, లాటిన్ అమెరికాలలోని వివిధ ప్రాంతాలయందు గడచిన ఒకటి రెండు సంవత్సరాలలో తమ విధానాలు నూటికి నూరు పాళ్ళు విఫలమయిన కారణాన తమ కుతంత్రాల పునఃపరిశీలన కొరకు పెకింగ్‌లో ఉన్న తన స్థాయి మంతనాలు ప్రారంభమయినవని, ఈ మంతనాలలో పాల్గొనడానికి అసాధారణముగా అన్ని దేశాలలోని కమ్యూనిస్టు చైనా రాయబారులు గూడ వెళ్ళినారని, యీ సంప్రదింపుల తరువాత కొత్త కుట్రలతో కమ్యూనిస్టు చైనా అంతర్జాతీయ రంగములో అడుగు పెట్టగలదని యింతకుముందు మేము అభిప్రాయపడినాము.

రెండు రోజుల క్రిందట కమ్యూనిస్టు చైనా వైఫల్యాన్ని గురించి, కొత్త కుట్రలను గురించి బ్రిటన్ అధికార వర్గాలు ప్రకటించిన విషయాలను గమనించినప్పుడు యింతకుముందు మేము వెల్లడించిన అభిప్రాయము సరియైనదని తోచుచున్నది. 1965 వ సంవత్సరములో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలయందు స్వయముగా పర్యటనలు జరిపి కమ్యూనిస్టు చైనా ప్రధాని ప్రదర్శించిన దౌత్యసంబంధమైన కపట నాటకాలు పూర్తిగా భగ్నమయినవని బ్రిటన్ అధికార వర్గాల అభిప్రాయము; యిందులో యెంతమాత్రము అనుమానము లేదు. బ్రిటన్ అధికారవర్గాలు నిదర్శన పూర్వకముగా వివరించినట్లు ఒక్క ఆఫ్రికాలోనే, యెక్కడయితే పరిస్థితులు విప్లవముకొరకు పరిపక్వమయినవని చౌ ఎన్ లై ప్రకటించినాడో, మూడు దేశాలుదైనాతో సంబంధాలను తెంచివేసుకొన్నవి; సంయుక్త అరబ్ రిపబ్లిక్ చైనా రాయబారిని బహిష్కరించివేసినది.

మనకు సమీపముగా మన ఉత్తర సరిహద్దుల మీదను, ఆగ్నేయాసియాలో ఇండోనేషియాలోను కమ్యూనిస్టు చైనా పాలకులకు జరిగిన భంగపాటు గురించి ప్రత్యేకముగా చెప్పవలసిన పనిలేదు. గడచిన సంవత్సరములోనే ఆసియా — ఆఫ్రికా రాజ్యాల సమావేశాన్ని తమ ప్రయోజనకరముగా మలచుకొనడానికి, ఐక్యరాజ్య సమితికి వ్యతిరేకముగా మరొక పోటీ సంస్థను స్థాపించడానికి కమ్యూనిస్టు చైనా నియంతలు జరిపిన తీవ్ర ప్రయత్నాలు నిష్ఫలమైపోయినవి. మొత్తానికి, కమ్యూనిస్టు చైనా పుటలు ఘోరముగా భగ్నము కావడమేగాక కమ్యూనిస్టు చైనా పాలకులను గురించి కొన్ని స్వతంత్రదేశాలకున్న భ్రమలు గూడ గడచిన యీ సంవత్సర కాలములో మబ్బులవలె విచ్చుకపోయినవి. అయితే, బ్రిటన్ అధికార వర్గాలు అభిప్రాయపడినట్లు, బ్రిటన్ నిరాయుధీకరణమంత్రి బహిరంగముగానే రెండురోజుల క్రింద ప్రకటించినట్లు కమ్యూనిస్టు చైనా మండి అంతర్జాతీయ శాంతికి తీవ్రమయిన ప్రమాదము యెదురగుచున్నది; వివిధ దేశాలలో కుట్రలు జరిపి, విధ్వంసక చర్యలు, హింసాత్మక కృత్యాలు కొనసాగించడానికి కమ్యూనిస్టు చైనా కొత్త ముసుగుతో, కొత్త విధానాలతో రంగము మీదికి రాగలదు; కమ్యూనిస్టు చైనా నూతన అవతారాన్ని జాగ్రత్తగా గమనించవలసి యుండును.

....

## నేడే రాబర్టు మెంజీస్ రాజీనామా

నూతన ప్రధానిగా హెరాల్డు హోల్టు నియామకం సాధ్యం

కానబెరా, జన 19

ఆస్ట్రేలియా ప్రధాని రాబర్టు మెంజీస్ రేపు రాజీనామా చేస్తున్నాడు.

నేడా విషయాన్ని ఆయన ఫెడరల్ మంత్రి వర్గ సమావేశంలో వెల్లడించినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది. అధికారికంగా రాజీనామా పత్రం గవర్నర్ జనరల్ లార్డుకేసీ సమర్పించబడుతుంది.

రాబర్టు మెంజీస్ స్థానే ప్రధానిత్వం స్వీకరించగల హెరాల్డుహోల్టు పదవీ మంగళవారం వరకు ప్రమాణ స్వీకారం చేయడని అంటున్నారు. రేపు మెంజీస్ రాజీనామా చేసినప్పటికీ హోల్టు తన మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకొనే వరకూ అధికారంలో ఉంటాడట.

---

## సాయుధ దళాధిపతుల పదవీ కాలపరిమితి

నాల్గేళ్ళ నుండి మూడేళ్లకు తగ్గింపు

న్యూఢిల్లీ, జన 19

భారత సాయుధ దళాల అధిపతులు సర్వ సేనాని, వైమానిక దళాధిపతి, నౌకా దళాధిపతి-పదవీ కాలాన్ని ఒక సంవత్సరం తగ్గించినట్లు తెలుస్తున్నది.

అసలు ఈ ముగ్గురి పదవీ కాలపరిమితి నాల్గు సంవత్సరాలుండేది. ఇప్పుడు మూడు సంవత్సరాలకు తగ్గించబడుతున్నదన్న మాట. ఆ పదవుల్లో ఉన్నవారు మూడేళ్ల తర్వాతగానీ, వారి వయః పరిమితి ముగిసిన తర్వాతగానీ-పదీ మూడు సంభవిస్తే అప్పుడు-రిటైర్ కావాల్సి ఉంటుంది.

ప్రస్తుత సర్వసేనాని జనరల్ జె. ఎన్. చౌదరి పదవీ కాలపరిమితి 1968 జూన్‌తో ముగుస్తుంది- కాని ఆయన వయః పరిమితి-68 సంవత్సరాలు-మే 10వ తేదీతోనే ముగుస్తుంది- ఆయన పదవీ కాలం పొడిగిస్తూ జనరల్ చౌదరి మే 10వ తేదీనే రిటైర్ కావాల్సి ఉంటుంది.

---

## మహారాష్ట్రకు అక్రమంగా మొక్కజొన్న రవాణా

నిజామాబాదులో రెండు కేసుల పట్టుబడి

నిజామాబాద్, జనవరి 19

నిజామాబాద్ జిల్లా కామారెడ్డిలోని పమిదిపములో 88 బస్తాల మొక్కజొన్నను డిప్యూటీ తహసీల్దార్ గంగాధరరావు జోషి పట్టుకున్నారు. యీ మొక్కజొన్నను మహారాష్ట్రకు చేరవేయ ప్రయత్నము జరుగుతుండగా పట్టుకోవడమైంది.

మహారాష్ట్రకు చేరవేస్తున్న మరో 80క్వింటాల్ మొక్కజొన్నను గూడా తహసీల్దారు పరశురామరెడ్డి పట్టుకున్నారు.

# జీవిత చిత్రణ

## తొలి భారత మహిళా ప్రధాని, మన నాయకురాలు శ్రీమతి ఇందిరా

కొత్త ఢిల్లీ, జనవరి 19

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగా ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధి, భారతదేశపు తొలి మహిళా ప్రధాని కాబోతున్నది.

వంశపారంపర్యంగా వస్తున్న ఉన్నత రాజకీయ ప్రమాణాలకు వీరు వారసులు; జాతి ఆదరణపొందిన రాజకీయ నాయకురాలు. వయస్సు 49 సంవత్సరాలు, 47 కోట్ల జనాభా గల గణతంత్ర భారతాన్ని నడుపబోతున్నది.

శ్రీమతి ఇందిర శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. తండ్రితో పాటు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొంటూ, కష్టనష్టాలను పంచుకున్నది. తండ్రితోపాటు, భారతదేశపునర్నిర్మాణంలోనూ పాలుపంచుకున్నది.

వీరు పసితనంనుండి రాజకీయాల యెడల శ్రద్ధ ప్రదర్శిస్తూ వచ్చారు. వీరి రాజకీయ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలన్న కాంక్షతో తండ్రి శ్రీ నెహ్రూ కైలునుండి ప్రపంచ చరిత్రను వివరిస్తూ కాబులు వ్రాశారు.

అదే తరువాత ప్రపంచ ఖ్యాతి గన్న "ప్రపంచ చరిత్ర" పేర గ్రంథ రూపం తీసికున్నది.

తన 21 వ యేట శ్రీమతి ఇందిర స్వాతంత్ర్య ఉద్యమంలో చేరింది. పద మూడు మాసాలు జైలులో వున్నది. తండ్రి నీడ పెరుగుతూ వారి ఉత్తమ గుణాలను పుణికి పుచ్చుకొన్నది.

కాంగ్రెస్ నాయకత్వాన మహిళా యువజనోద్యమాల నిర్మాణానికి కృషి చేసింది.

గత దశాబ్దకాలంలోనూ శ్రీమతి ఇందిర విశేషానుభవాన్ని గడించి, నాయకత్వ స్థాయికి అభివృద్ధి చెందింది. కాంగ్రెసు అఖిలభారత వర్గ స్థాయిలో సంస్థ ముఖ్య నిర్ణయాల రూపకల్పనలో పాల్గొన్నది- 1955 లో కాంగ్రెసు కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నికైనది; 1959 లో కాంగ్రెస్ సంస్థకే అధ్యక్షురాలైనది.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన సోషలిజం, మతరహిత రాజ్యాంగం, అలీన అభిధానాలయెడల వారు ప్రదర్శిస్తున్న ఆసక్తి శ్రీమతి ఇందిరాగాంధి ప్రభావాన్ని నిర్మించింది- పాంథిక సేవలో పాల్గొన్నారు, మతకలహాలు దేశములో చెలరేగిన రోజులలో ప్రజలను శాంతింప చేయుటకు వీరికి తోడ్పడినారు, ప్రజల మానసిక స్థయిర్యాభివృద్ధికి పాటుపడ్డారు.

పాకిస్తాన్ దురాక్రమణ ప్రారంభించడముతోనూ, పాకిస్తాన్ దొంగ దాటుగా కాశ్మీరులో దొరబాటు దార్లను ప్రవేశపెట్టడం చేతనూ ఏర్పడిన కల్లోలస్థితిలో కాశ్మీరు పరచుటం చిన తొలిభారతమంత్రిణి వీరే.

ఎప్పుడూ తండ్రివెంటుండుటం, వారితో ఆసియా, ఆఫ్రికా, అమెరికా ఖండపు దేశాలలో పర్యటించారు- వీరు పలుసార్లు సోవియటు యూనియన్ వెళ్ళారు- రష్యాలో విప్లవం జరుగుతున్న కాలములో జన్మించటం చేత, రష్యా యెడల వీరికి తోడ్పడి అభిమానం. రష్యాలోపలే, శ్రీమతి ఇందిరాగాంధీ అమెరికాలోకూడా యెంతో ఆదరణను పొందింది.

యునెస్కో సమావేశాలకు వెళ్ళిన భారత ప్రతినిధి వర్గాలకు పలుసార్లు శ్రీమతి ఇందిర నాయకత్వం వహించింది- కాలుసుపార్లు యునెస్కో కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నికైనది.

పరిపాలనానుభవాన్ని వీరికి కొంచెం కొత్త విషయం. తండ్రి మరణానంతరము 1964లో వీరు తొలి పారిమంత్రివర్గములో చేరి రేడియో-సమాచారశాఖను నిర్వహిస్తున్నారు- వీరు ఆశాఖను పునర్నిర్మించి, మరింత సమర్థవంతంగా పనిచేసేట్లు కృషి చేశారు.

ప్రజాకాంక్షల ఆర్థిక విధానాల, స్వయంసమృద్ధి, మతరహిత ప్రజాస్వామికాల యెడల వీరికి గాఢ విశ్వాసంవున్నది వీటితోపాటు, అలీన విదేశాంగవిధానం ఒక్కటే, భారత ప్రజా స్వామికానికి పెట్టని కోటలని, భారతదేశం దానికి భిన్నమయిన విధానాన్ని అనుసరించి వుంటే, మొన్నటి పాకిస్తాను దాడిని కట్టుకుని నిలువగలిగేదికాదు శ్రీమతి ఇందిర విశ్వాసం.

సోషలిను విధానాన్ని ఆర్థికాభివృద్ధికి అన్వయించ చేయకపోయిన సందర్భము సమాజములోని అన్నివర్గాల వారికి సమంగా పంపక మయ్యేట్లు చూపటం సాధ్యంగాదని వీరిక్రమ్మశం.

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి వారి పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలను వీరు గాఢంగా కాంక్షిస్తున్నారు- అలీన విధానం ఒక్కటే భారతదేశానికి మనుగడకు ముఖ్యమయినదని వీరిశాసం. దేశం తన కాళ్ళమీద తానునిలబడాలని వీరి ఆశయం. అట్లని విదేశీ సహాయాన్ని అర్థించడానికి మాత్రం వీరు వ్యతిరేకులుకారు- ఉన్నదాన్ని పొదుపుగా వాడుకోవాలన్నదే వీరి అభిమతం.

శ్రీ జవహర్‌లాలు తీవ్రపు చివరి రోజులలో వారి తర్వాత శ్రీమతి ఇందిర దేశానికి నాయకత్వం వహిస్తుందన్నది, ఇది జనవాక్కు. శ్రీమతి ఇందిరగాని, వీరి తండ్రిగాని ఈ సూచనను అంగీకరించ లేదు. అయితే పార్లమెంటరీ పక్ష్యాన్ని కూడా వీరు నిరాకరించారు.

1959 లో వీరు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు మెంబరుగా ఎన్నికైనారు- వీరు కాంగ్రెసు సంస్థకు అధ్యక్షులుగా ఉన్న రోజులలోనే మహారాష్ట్ర, గుజరాత్ ప్రజాభీష్టం ప్రకారం ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పాటయినాయి. ప్రభుత్వం ఈ నిర్ణయానికి రావటానికి వీరి కృషి ఎంతో తోడ్పడింది-

మౌలానా ఆజాద్, పండిట్ పంత్, శ్రీ లాల్ బహదూరులు నాయకురాలిగా రాణించ గల శక్తి సామర్థ్యాలు వీరిలో వున్నట్లు గుర్తించారు

ఈవిశ్వాసంతోనే శ్రీ శాస్త్రి తొలుత వీరికి కాబినెట్ హోదా గల మంత్రి పదవి ఇస్తామన్నారు. మంత్రివర్గ అతి కీలక కమిటీలో వీరిని నియమించారు. శ్రీమతి ఇందిర 1917 వ సంవత్సరం నవంబరు 19 వ తేదీన అలహాబాదులో జన్మించారు. వీరి పూర్తి పేరు ఇందిరా ప్రియదర్శిని.

వీరి విద్యాభ్యాసం తొలుత భారతదేశంలోనే ప్రారంభమయింది. తరువాత స్విట్జర్లాండు, ఆక్స్‌ఫర్డు, విశ్వభారతి విశ్వ విద్యాలయాలలో కొనసాగింది. అందుచేతనే వారిమీద శరదింద్ర వాద్ఠాకూర్ ప్రభావం పడింది.

అలహాబాదులోని వీరివాసగృహం ఆనంద భవనం రాజకీయ కార్యక్రమాలకూ, చర్చలకూ నిలయం కావటం చేత జాతీయ ఉద్యమ ప్రభావం వసితనములో వీరిపై పడింది. తన 12వవటనే అరువేల మంది బాల బాలికల వానర సేనను తయారుచేసి కాంగ్రెసు కు సాయపడింది.

పూనా లోర్డింగు విద్యాలయంలో చదువుతూ శ్రీమతి ఇందిర వగర వీధ ప్రజానీకంలో భారీ బాడ కాన్ని పోత్సహించారు.

తాము ఇంగ్లండులో చదువుతున్న కాలంలో కూడా విద్యార్థి ఉద్యమం యెడల శ్రద్ధచూపారు ఈఅనుభవంతో వీరుతన 21వవట జాతీయకాంగ్రెసులో చేరారు. 1937 ఎన్నికలలో వీరు కాంగ్రెసుకు ప్రచారం చేశారు

1942లో వీరు శ్రీ ఫిరోజ్ గాంధిని వివాహమాడారు. తరువాత కొంత కాలానికి దంపతులను ప్రభుత్వంఅరెస్టు చేసి జైలులో నిర్బంధించింది.

శ్రీమతి ఇందిర భర్త శ్రీ ఫిరోజ్ గాంధి చనిపోయారు. వీరికి ఇరువురు కుమారులున్నారు.

మతకలహాలుచెలరేగిన సమయంలో వీరు గాంధీజీతో కల్లోలప్రాంతాలలో పని చేశారు.

1959లో జరిగిన నాగపూరు కాంగ్రెసుకు అధ్యక్షత వహించారు. తరువాత కార్యవర్గసభ్యుల ఎన్నికకు జరిగినరెండుఎన్నికలలోనూ ఏకగ్రీవముగా ఎన్నికైనారు. వీరికి వచ్చాయి.

పలుసాంఘికసేవా సంస్థలతో శ్రీమతి ఇందిరకు సంబంధం ఉన్నది. కొన్ని సంస్థలకు వీరు ట్రస్టీగాకూడా పనిచేస్తున్నారు.

1962లో చైనా భారతదేశంమీద దాడిచేసిన సమయములో శ్రీమతి ఇందిర జవాన్ల సంక్షేమానికి, వారి కుటుంబాల సంక్షేమానికి కృషి చేశారు. పొరబడకుండా సమితి అధ్యక్షులుగాపనిచేస్తూఅతిముఖ్యకార్యక్రమాలను వీరు నిర్వహిస్తున్నారు.

వీరికి రాజకీయాలు, సాంఘిక సేవపైనే కాక విద్య, లలితకళల యెడల కూడా ఆత్యంతాసక్తి ఉన్నది. వీరు తమధ్యనే సంగీత పాటక ఎకాడమీకి అధ్యక్షులుగా ఎన్నికయినారు. పశువులంటే వీరికెంతో ప్రీతి. పదవటం తడవటం, మాచుమీద ఆడే ఆటలయెడల వీరికి ఆసక్తి. మెరీ హామాలయవిద్యాలయం కమిటీలో వీరు సభ్యురాలుగా వున్నారు.

శ్రీమతి ఇందిరకు అఖిల భారత చేనివస్త్రుల బోర్డు, పిల్లలపుస్తక సంస్థతో కూడా సంబంధము ఉన్నది. జవహర్‌లాల్ స్మారక నిధి సంస్థకు కార్యదర్శినిగా పనిచేస్తున్నారు.

## హుస్సేనీ వాలా హెడ్‌వర్క్సువద్ద శాస్త్రి చితాభస్మ నిమజ్జన

ఇండియా, పాకిస్తాన్ సరిహద్దుల్లో

న్యూఢిల్లీ, జన 19

ఇండియా, పాకిస్తాన్ల సరిహద్దుల్లోగల హుస్సేనీవాలా హెడ్ వర్క్సు వద్ద స్వర్గీయ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి చితాభస్మం నిమజ్జనం చేయబడుతుంది.

నేడీ విషయాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ తెలియజేశారు. చితాభస్మాన్ని జనవరి 22 వ శ్రీ రాంకిషన్ స్వీకరిస్తారు. చితాభస్మ పాత్రను పంజాబ్ రాష్ట్రంలో పలుచోట్లకు పంపబడిన అనంతరం జనవరి 81న నిమజ్జన జరుగుతుంది.

## 1964 లో 8[illegible]7 రోడ్డు ప్రమాదాలు

రాష్ట్రంలో 638 మంది మృతి

హైదరాబాదు, జన 19

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు సంభవించిన ప్రదేశాల్లో అగ్రస్థానము కృష్ణాజిల్లాది. అతరువాతి స్థానం రాజధాని నగరానికి సంక్రమిస్తున్నది.

1964 లెక్కల ప్రకారం ఆయేడు కృష్ణాజిల్లాలో 1056రోడ్డు ప్రమాదాలు జరుగగా జంటనగరాల్లో వంద ప్రమాదాలు సంభవించాయి. కాని ఈప్రమాదాల్లో చనిపోయినవారి సంఖ్య మాత్రము సమానముగానేఉంది - 48 చొప్పున.

గుంటూరుజిల్లాలో 88 ప్రమాదాలే జరిగినా చనిపోయినవారి సంఖ్య 87 ఉంది.

మొత్తంమీద 1964 లో మొత్తం 8[illegible]7 రోడ్డుప్రమాదాలు సంభవించగా 638 మంది చనిపోయారు, 860మంది గాయపడ్డారు.

---

## నైజీరియా సైనిక ప్రభుత్వ అధినేతపై హత్యాప్రయత్న వైఫల్యం

దేశంపై మేజర్ జనరల్ ఇరోన్సీ అధికారం

స్థిరపడుతున్నట్లు వార్తలు

కొటొనూ (దహోమీ), జనవరి 19

నైజీరియా సైనిక ప్రభుత్వ అధినేత మేజర్ జనరల్ జాన్సన్ అన్సీ ఇరోన్సీపై హత్యాప్రయత్నం జరిగిందనీ, అప్పటినుండి వీరిని అజ్ఞాతుడై కాపాడుతున్నారని తెలియవచ్చింది.

సైనికోద్యోగి ఒకరు, రక్షణవలయాన్ని తప్పుకుని ఇరోన్సీని కాల్చుటకు ప్రయత్నించగా, ఇరోన్సీ అక్షరక్షకులు అతనిని పట్టుకున్నారని తెలియవచ్చింది.

కొందరు సైనికాధికారులనుకూడా కాల్చి చంపినట్లు వచ్చిన వార్తలు ఇంకా ధృవపడలేదు.

గతవారం తిరుగుబాటుదారులతో తొలగించబడిన రాజకీయ నాయకులను వార్త ప్రతికలు తీవ్రంగా విమర్శించాయి. సైన్యం దేశంపై స్థిరమైన అధికార ప్రాబల్యాన్ని సాధించగలిగినట్లు వార్తలు వస్తున్నాయి.

దేశపాలనను నిరహంచుటకు ఫెడరల్ ప్రభుత్వ స్థానే సైనిక పాలనాయంత్రాంగాన్ని ఏర్పరచుటకు మేజర్ జనరల్ ఇరోన్సీ అన్సీ సిద్ధంచేశారు.

దేశంలోని ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క మిలిటరీ గవర్నరును ఏర్పరచుతారనీ, ఇప్పటివరకూ పని చేస్తున్న పౌర ఉద్యోగులే వీరి ఆధ్వర్యాన పాలనా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అంటున్నారు.

దేశంలో అల్లరులులేవు పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

తొలగించబడిన ప్రధాని అబూబేకర్ బాడ ఇతనకూడా తెలియ లేదు.

---

## చిన్న టెలివిజన్ కెమేరా

లండన్, జన 19

లాలా చిన్న టెలివిజన్ కెమేరా బ్రిటన్‌లో ఇటీవల తయారయినది. దీనిని పైలేలో కెటరిక్ తయారు చేసినది. వ్యాసము 2 1/8 అంగుళాలు మాత్రమే. సొంతలైట్లూ, ఆప్లిఫయర్ ఉంటవి. సన్నటి గొట్టాలలో మళ్ళవంటి కాటిగ కలిపెట్టేమిత్రం ప్రత్యేకముగా దీనిని తయారుచేశారు. పౌరనిర్మాణ పరిశ్రమకూ, మానవక్షుద్రకార్యాగారాలవంటి వాటికి కూడా ఉపయోగపడుతుంది.

....

## వార్తాపత్రికల ఏజంట్ల సంఘం

హైదరాబాద్, జన 19

ఆబిడ్ రోడ్‌లోని వార్తా పత్రికల ఏజంటు శ్రీ చగన్ అధ్యక్షతన వార్తాపత్రికలు పీరియాడికల్స్ ఏజంట్ల సంఘం 17 వ తేదీన ఏర్పాటయింది.

ఇతర కార్యకర్తలు వీరు: ఉపాధ్యక్షులు మహ్మద్ మల్లాపి (సంగీతక్కా) ప్రధాన కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ (బాదర్‌ఘాట్) సంయుక్త కార్యదర్శి విష్ణువర్ధనరావు (కోఠి), కోశాధికారి జ్ఞానిలాల్ (మచిలీకమాన్).

# కష్టకాలంతప్పించి సౌభాగ్యం సృష్టించాలి

## శ్రీమతి ఇందిరకు శ్రీ కామరాజ్-శ్రీ నందా శుభాభినందనలు

న్యూఢిల్లీ, జనవరి 19

భారతదేశానికి నాయకత్వము వహించే ప్రధాన మంత్రి పదవికి ఈవేళ శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికైనట్లు ఫలితం వెల్లడించబడిన అనంతరము పార్టీ సమావేశంలో పదవిలో మెపార్టీ నాయకుని స్థానం ఆక్రమించి కూర్చున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఆమెను అభినందిస్తూ దేశం అతిక్లిష్టతరుణంలో ఉన్న ఈ నాడు ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికైనారని ఆహారసమస్య, ఆర్థిక సమస్య పరిష్కారం నిమిత్తం ఎదురుచూస్తున్న తరుణమిది అని దీనితోడు దేశభద్రతను పరిరక్షించాల్సినబాధ్యత కూడా ఉందని ప్రస్తావించారు. ఈ సమస్యలన్నింటినీ సంతృప్తికరంగా పరిష్కరించుటకోసానికి మనమంతా సహకార స్ఫూర్తితో ఐకమత్యంతోపనిచేయాలని శ్రీ కామరాజ్ ప్రతిపాదించారు. మన ప్రజల జీవనస్థితి గతులను అభివృద్ధి కావాలి. ఇందుకై నూతన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో మనం ఎల్లరమూ సహకరించి ఆమె కృషికి చేయూతనివ్వాలని శ్రీ కామరాజ్ అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి నూతన భారత వాయకత్వానికి నేడు ఎన్నిక కావడాన్ని బహు భారతమైన బాధ్యతగా శ్రీ కామరాజ్ అభివర్ణించారు. భారత వాయకత్వభారవహనకు ఆమె పూనుకొంటున్నారు. నిర్దిష్టంగా సమగ్రంగా ఆమె నాయకత్వం కొనసాగడానికి మన అందరి సహకార సుహృద్భావాలూ అవసరం. ప్రజలకు ఇతరన్న మంచి జీవన సౌకర్యాలు లభించే పరిపాలనను, దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించే సమగ్రతను శ్రీమతి ఇందిర అందజేసి నూతన వాతావరణాన్ని సృష్టించగలదని ఆశిస్తున్నామని శ్రీ కామరాజ్ అన్నారు.

### శ్రీ నందా అభినందనలు

శ్రీ కామరాజ్ నూతన నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధిని పరిచయంచేస్తూ ప్రసంగించిన అనంతరం తాత్కాలిక ప్రధాని శ్రీ నందా హర్షధ్వనులమధ్యలేచి అభినందించారు. ఆమె మార్గదర్శకత్వాన భారత జాతీయ కాంగ్రెసు సంస్థ బలవత్తరంగా అభివృద్ధి చెంది క్రమంగా దేశం సైనికపోషకస్థాయిని అందుకొని సామాజిక న్యాయము, శాంతి, సుస్థిరత దేశంలోను శాంతి అంతర్జాతీయంగాను నెలకొంటుందని శ్రీ నందా తన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

### మురార్జీ వాగ్దానం

ఎన్నిక అనంతరం ప్రత్యర్థిగా నిలిచిన శ్రీ మురార్జీదేశాయి శ్రీమతి ఇందిరాగాంధి విజయానికి స్వాగతము పలికిన శుభాకాంక్షలు తెలిపారు. తాను సర్వవిధాలా ఆమెతో సహకరిస్తానని ఆయన కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశములో ప్రసంగిస్తూ వాగ్దానం చేశారు. తన ఆత్మగౌరవానికి అనుకైన వర్తమాన దేశ ప్రయోజనాలకు అనుకూలమైన పూర్తి సహకారాన్ని తాను నిరంతరం అందజేస్తానని శ్రీ మురార్జీ అన్నారు. గడచిన విషయాల శల్య పరీక్ష అక్కరలేదు గాని ఏమైనప్పటికీ మున్ముందు పార్టీలోను దేశంలోనూ నిర్భయ వాతావరణం అనువర్తింప జరగలదని తాను ఆశిస్తున్నట్లు శ్రీ మురార్జీఅన్నారు.

# వడ్డీలేకుండా 75 లక్షల స్టెర్లింగుల అప్పు

## ఇండియా కరువు పరిస్థితుల నధిగమించుటకు ఇస్తున్నట్లు బ్రిటన్ వెల్లడి

లండన్, జన 19

కరువు పరిస్థితులను అధిగమించుటకు వీలుగా, 75 లక్షల స్టెర్లింగులను భారతదేశానికి వడ్డీలేకుండా అప్పివ్వటానికి బ్రిటన్ ప్రభుత్వము నిశ్చయించింది.

భారత-బ్రిటన్ దేశాల ప్రతినిధుల సమావేశంలో ఈ నిర్ణయం ప్రకటించబడింది. ఈ నిధిని యెలా వినియోగించటము పై బ్రిటన్ ప్రభుత్వ సూచనలను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కెనడా, ఆస్ట్రేలియా, తదితర కామన్వెల్త్ దేశాలు విరాళంగా పంపుతున్న గోధుమల రవాణా ఖర్చులకు, భారతదేశపు రేవులలో విదేశాల నుండి వచ్చు ఆహార ధాన్యాలను దించుటకు అవసరమైన యంత్ర సామగ్రి కొనుగోలుకు ఈ నిధిని వినియోగించాలని సూచించబడింది.

ఆహారకొరత యేర్పడినపుడు అత్యవసరమయ్యే వస్తువుల దిగుమతికి భారతీయ పారిశ్రామికోత్పత్తులు తగ్గకుండా ఉండేందుకు అవసరమైన వరుకుల దిగుమతికి కూడా ఈ నిధిని వినియోగించాలని భారత ప్రభుత్వము యోచిస్తున్నది.

ప్రస్తుతం ఉద్యోగాలలో ఉన్న వారిని తొలగించబడకుండా చూడడము, ప్రజల నిత్యావసర సరుకులను నిరంతరాయంగా సరఫరా చేయుటం ప్రస్తుత పరిస్థితులలో అవసరమని భావించబడుతున్నది.

### ఉద్యోగులకు తాత్కాలిక సహాయం

తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి ఉపాధ్యాయుల విజ్ఞప్తి

హైదరాబాద్, జన 19

తాత్కాలిక సహాయాన్ని ప్రకటించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందున జీవితమే దుర్భరమయిన ఈ రోజులలో ఉద్యోగులు సహనాన్ని కోల్పోతున్నారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్సు యూనియన్ కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నది.

ఉద్యోగులకిస్తున్న కరువు భత్యాన్ని 1965 డిసెంబరునుండి అయినా పెంచుమని ప్రభుత్వాన్ని ఈ తీర్మానం కోరుతున్నది.

పదోతరగతి, డిగ్రీ ఉద్యోగులుగా పదోన్నతి ఇచ్చుటలో రాష్ట్రంలోని ఉద్యోగులందరి సీనియారిటీ పరిగణనలోకి తీసుకొనగ జాతీయ పాత్రికపరికరాలపై నిర్ణయిస్తున్నందున 4 లేక 5 సంవత్సరాల సర్వీసు అనంతరం సమగ్ర పరిశీలన జరపాలని మరొక తీర్మానములో కోరారు.

## చెక్కులను అచ్చువేసే యంత్రం

లండన్, జనవరి 19

అవసరమయ్యే వివరాలతో చెక్కులను అచ్చువేయడానికి ఉపయోగపడే కొత్త యంత్రాన్ని మిడిల్ సెక్స్, ఎస్ఫిల్టోని ఇంగ్లీష్ సంస్థవారి మెడిస్ప్ లిమిటెడ్ నిర్మించినది. ఖాతా సంఖ్య, లావాదేవీల సంకేతాలను మాగ్నెటిక్‌లో చెక్కులమీద ముద్రించుకుంటుంది. ఈ యంత్రం ఆటోమాటిక్ పద్ధతిలో పనిచేస్తుంది. అచ్చువేయవలసిన చెక్కుల సంఖ్య కనుగుణంగా యీ యంత్రంలో పద్దుకాట్లు సులభంగా చేసుకొనవచ్చు.

---

## పశ్చిమ జర్మనీ కాల్‌టెక్స్ సూనెశుద్ధి కర్మాగారం ప్రేలుడు

కెల్వర్డ్ కాళ్ళు పశ్చిమ జర్మనీ, జనవరి 19

స్థానిక కాల్‌టెక్స్ సూనెశుద్ధి కర్మాగారంలోనిల్నుఇక్కడ, ప్రేలుడు, అగ్ని ప్రమాదం జరగడంవల్ల కాలాయం ది కార్మికులు చనిపోడమో, గాయపడడమో జరిగిందని తెలుస్తున్నది. ముగ్గురుమాత్రం మంటల్లో కాలిపోయినట్లు నేటిఉదయం ధృవపడింది. మరో 88 మంది గాయపడ్డారు. వారిలో 30 మంది పరిస్థితి తీవ్రంగా ఉంది.

